# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు



- తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- ఆరెంపులలో మంత్రికి గ్రామస్థుల ఘన స్వాగతం

2లో

www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
మంగళవారం | 04 | ఫిబ్రవరి | 2025
పేజీలు 8

# కేంద్రానిది రాజకీయ బడ్జెట్




**-ఆర్థిక అంతరాలు పెంచుతున్న బిజెపి విధానాలు**
**-స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి**
**-సిపిఐ జిల్లా సమితి సమావేశంలో కూనంనేని**

**ప్రజాపక్షం/ఖమ్మం :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ బిజేపి బడ్జెట్ అని బిజేపి రాజ కీయ అవసరాలను తీర్చేవిధంగా బడ్జెట్ ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. బిజెపి రాజకీయ అవసరా లకు అనుగుణంగా కేటాయింపులున్నాయని ఆయన తెలి పారు. సిపిఐ జిల్లా సమితి సమావేశం సోమవారం కొండ పర్తి గోవిందరావు అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సాంబశివరావు మాట్లాడుతూ బిజేపి విధానాలతో ఆర్థిక అంతరాలు పెరుగుతున్నాయని, పేదలు మరింత పేదల వుతుంటే సంపన్నులు మరింత సంపద పోగేసుకునే అవ కాశాన్ని బిజేపి కల్పిస్తుందని ఆయన అన్నారు. బడ్జెట్ తర్వాత

మిగతా 2లో..

# తెలంగాణ పట్ల మోడీది సవతి తల్లి ప్రేమ



**-నిధుల కేటాయింపులో రాష్ట్రానికి అన్యాయం**
**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**-కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర దిష్టిబొమ్మ దహనం**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** తెలంగాణ పట్ల మోడీ సర్కార్ సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని బడ్జెట్‌లో నిధుల కేటాయింపులో రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగే శ్వరరావు తెలిపారు. కేంద్ర బడ్జె ట్‌లో తెలంగాణ రాష్ట్రానికి

మిగతా 2లో..

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**-మార్చి ఐదు నుంచి 25 వరకు పరీక్షలు**
**-72 పరీక్షా కేంద్రాలు**
**-ఇంటర్ పరీక్షల నిర్వహణపై డిఆర్‌వో సమీక్ష**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లాలో ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఎ. పద్మజ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ సమీక్షించారు. ఈ సందర్భంగా డిఆర్‌వో మాట్లాడుతూ మార్చి ఐదు నుంచి 25 వరకు జరిగే ఇంటర్ పరీక్షల

మిగతా 2లో..

# మిర్చి రైతులను దెబ్బతీస్తున్న సిండికేట్



**-జెండా పాటలోనే మోసం**
**-రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం**
**-జెండాపాటను అడ్డుకున్న సిపిఐ, రైతు సంఘం**
**-రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం : ఎఎంసి ఛైర్మన్**

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఖమ్మం మార్కెట్‌లో ధర రాకుండా మిర్చి రైతు లను సిండికేట్ వ్యవహారం రైతులను దెబ్బతీస్తున్నదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. వ్యాపా రులు సిండికేట్‌గా ఏర్పడి మిర్చి రైతులకు ధర రాకుండా నియంత్రిస్తు న్నారని ఆయన తెలిపారు. ఈ పరిస్థితిలో మార్పు రాకుంటే ఖమ్మం మిర్చి యార్డ్‌లో లావాదేవీలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరిం చారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం



ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో జరిగిన మిర్చి జెండాపాటను అడ్డుకున్నారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి మిర్చి రైతులకు గిట్టుబాటు

మిగతా 2లో..

# మిర్చి రైతులను దెబ్బతీస్తున్న సిండికేట్







(మొదటిపేజీ తరువాయి)

ధర లేకుండా అడ్డుకుంటున్నారని రైతులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఆందోళనతో దిగివచ్చిన మార్కెట్ కమిషనర్ తిరిగి జెండాపాటను నిర్వహించారు. మొదట రూ. 13వేలుగా నిర్ణయం జరిగిన జెండాపాట సిపిఐ, రైతు సంఘం ఆందోళన తర్వాత మరల జెండాపాట నిర్వహించగా రూ.14,200లు నిర్ణయించారు. కేవలం వ్యాపారులు సిండికేట్ కారణంగానే మిర్చి ధర తగ్గుతుందని దీనితో మరోసారి రుజువైంది. రైతు సంఘం, సిపిఐ ఆందోళనతో వ్యాపార లావాదేవీలు రెండు గంటల పాటు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ఈ ఏడాది మిర్చి పంటకు పెట్టుబడి గణనీయంగా పెరిగిందని, అదే సమయంలో దిగుబడి తగ్గిందని తెలిపారు. వ్యాపారులు, మార్కెట్ ఉద్యోగులు కలిసి రైతులను దోపిడీ చేస్తున్నారని, ధర తగ్గేందుకు సిండికేటే కారణమన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకుండా వ్యాపారులు అడ్డుకుంటుంటే దానిని అడ్డుకోవాల్సిన ఉద్యోగులు యధాశక్తి సహకరిస్తున్నారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర రాకుండా అడ్డుపడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్లలో గిట్టుబాటు ధర కల్పించేవిధంగా చర్యలు చేపట్టడంలో వైఫల్యం చెందుతుందన్నారు. మొదట వెయ్యి దగ్గిన పాట తర్వాత ఎందుకు పెరిగిందన్నారు. వ్యాపారులు కొద్ది మంది మాత్రమే హాజరవుతున్నారని ఈ సిండికేట్ పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే మార్కెట్ కార్యకలాపాలను అడ్డుకుంటామని హేమంతరావు హెచ్చరించారు.

**గిట్టుబాటు లభించేలా చర్యలు...**

రైతులకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు తెలిపారు. ఆందోళన చేస్తున్న సిపిఐ, రైతు సంఘం నాయకులతో తన చాంబర్‌లో చర్చలు జరిపారు. మిర్చి ధర తగ్గడానికి కారణాలను సిపిఐ, రైతు సంఘం నేతలు ఛైర్మన్‌కు వివరించారు. ఈ సందర్భంగా రైతులు గొనెసంచి ధర బయట మార్కెట్‌లో రూ. 50లు ఉండగా వ్యాపారులు రైతులకు రూ. 25లు మాత్రమే చెల్లిస్తున్నారని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు నష్టం జరగకుండా వ్యాపార లావాదేవీలు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. చర్చల అనంతరం హన్మంతరావు మాట్లాడుతూ కొద్ది రోజుల్లో రైతు సంఘం నేతలతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా తగు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, యర్రాబాబు, ఎస్‌కె జానిమియా, రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, మిడికంటి చిన్నవెంకటరెడ్డి, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, కృష్ణ, పగడాల మల్లేష్, సిపిఐ రైతు సంఘాల నాయకులు పుచ్చకాయల సుధాకర్, యడ్లపల్లి శంకరయ్య, ఇటికాల రామకృష్ణ, బాగం ప్రసాద్, కూచిపూడి రవి, నూనె శశిధర్, రాసాల మోహన్‌రావు, అబ్బూరి మహేష్, ఎం. శ్రావణ్, బానోత్ రవికుమార్, పోటు పూర్ణచందర్‌రావు, మార్గం శ్రీను, కృష్ణ, నంబూరి శంకర్ రావు, వెన్నం భాస్కర్‌రావు, మామిళ్ల సుదర్శన్ , భూక్యా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రానిది రాజకీయ బడ్జెట్

(మొదటిపేజీ తరువాయి)

సామాన్య ప్రజలకు సైతం బిజెపి విధానాలు అవగతమవుతున్నాయని వేతన జీవులకు ఊరట అన్న ప్రకటన సోమవారం నిర్మలా సీతారామన్ ప్రకటనతో వేతన జీవులను సైతం ఆలోచింపజేస్తుందన్నారు. ఒక పక్క మత విశ్వాసాలను రెచ్చగొడుతూ మరోపక్క ప్రైవేటీకరణను వేగవంతం చేస్తూ దేశంలో శాంతి, ప్రజాస్వామ్య పరిరక్షణకు బిజెపి ప్రమాదకరంగా మారిందన్నారు. ధరల నియంత్రణపై కేంద్ర ప్రభుత్వం పట్టుకోల్పోయిందని రైతులు, వ్యవసాయ కూలీలు కార్మికులను పూర్తిగా విస్మరించారని ఆయన తెలిపారు. తెలంగాణలోని రేవంత్ సర్కార్ సైతం ప్రజల ఆలోచనలకనుగుణంగా పథకాలను అమలు చేయాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని ఆయన సూచించారు. త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నదని పంచాయతీలు, ఎంపిటిసి, జెడ్పిటిసిలలో మెరుగైన ఫలితాలను సాధించేందుకు పార్టీ కృషి చేయాలన్నారు. పార్టీ బలానికి అనుగుణంగా ఫలితాలొచ్చేలా నేతలు కృషి చేయాలన్నారు. పార్టీ శతాబ్ది ఉత్సవాల సభ డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనుందని ఇందు కోసం పార్టీ క్యాలెండర్ ఏర్పాటు చేసుకుని తదనుగుణంగా పార్టీ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. క్యాడర్‌ను సన్నద్ధం చేసేందుకు సభలు, సమావేశాలు, సెమినార్లు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు సంతాప తీర్మానాన్ని రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు ప్రవేశపెట్టారు.

# తెలంగాణ పట్ల మోడీది సవతి తల్లి ప్రేమ

(మొదటిపేజీ తరువాయి)

కేటాయింపులు లేకపోవడం, రాష్ట్రంపై చూపిస్తున్న వివక్షకు వ్యతిరేకంగా కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం అంబేడ్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. తొలుత కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి జెడ్పి సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మోడీ సర్కార్ బడ్జెట్‌ను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటుందని తెలిపారు. రాష్ట్రం పట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని ఆయన తెలిపారు. పోలవరం మాదిరిగా తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుకు బడ్జెట్‌లో ప్రాధాన్యత నివ్వలేదని తుమ్మల ఆరోపించారు. సాగునీటి ప్రాజెక్టులు, విమానాశ్రయాలు, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీలకు నిధులు కేటాయించ లేదన్నారు. బిజెపి పాలిత ప్రాంతాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యతనిచ్చారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ప్రధాన మంత్రిని, కేంద్ర మంత్రిని కలిసి విజ్ఞప్తి చేసినా ఫలితం లేదన్నారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకు బడ్జెట్‌లో వరాలు కురిపించారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయబద్ధంగా రావాల్సిన నిధులను కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహరా, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్‌చౌదరి, నాయకులు వడ్డె నారాయణరావు, సాధు రమేష్‌రెడ్డి, దొబ్బల సౌజన్య, ముజహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని, రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలంలోని పోలేపల్లి, నాయుడుపేటసర్కిల్, గోళ్లపాడు, ఆరెంపుల పంచాయతీలలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. అందులో భాగంగా ఆరెంపులలో మంత్రికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఫైలట్ ప్రాజెక్టుగా గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికి 4సంక్షేమ పథకాలు ఇవ్వడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కలిసి వారికి అభినందనలు తెలపడంతో పాటు కొబ్బరికాయ కొట్టి నిర్మాణాలకు శంకుస్థాపన సైతం చేశారు. పెద్ద ఎత్తున తరలవచ్చి అభిమానాన్ని చాటుకున్న గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడారు...మీ ఆదర అభిమానాలు తనపై ఎల్లప్పుడు ఇలాగే ఉండాలని ఆకాంక్షించారు. సంక్షేమ పథకాల అందజేత ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేసే బాధ్యత తనదేనన్నారు. అనంతరం అక్కడి నుంచి గోళ్లపాడు చేరుకుని అక్కడ నూతనంగా నిర్మాణం చేసిన ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపనలో పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే నాయుడుపేట సర్కిల్‌లో కాంగ్రెస్ నాయకుడు బానోత్ భాస్కర్ ఏర్పాటు చేసుకున్న టీవరల్డ్ షాప్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో తెలంగాణ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బాలసాని లక్ష్మి నారాయణ, మద్దులపల్లి మార్కెట్‌కమిటీ చైర్మన్ బైరు హరినాథ్‌బాబు, మార్కెట్ డైరెక్టర్లు పంతుల్‌నాయక్, భద్రకాళి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కళ్లెం వెంకట్‌రెడ్డి, నాయకులు మద్ది మల్లారెడి, మద్ది వీరారెడ్డి, ధరావత్ రామ్మూర్తి నాయక్, బండి జగదీష్, తమ్మినేని నవీన్, చింతమళ్ల రవి, పల్లెర్ల పాండయ్య, భూక్య సురేష్ నాయక్, మద్ది కిషోర్‌రెడ్డి, తిప్పని రాజశేఖర్‌రెడ్డి, అజ్మీరా అశోక్‌నాయక్, షాబాద్ మాధవరెడ్డి, కొప్పుల ఆంజనేయులు, శేఖర్‌గౌడ్, బత్తిని యాలాద్రి, సిపిఎం నాయకులు కొండం కరుణాకర్ పాల్గొన్నారు.






# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షలు ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి మూడు నుంచి 22 వరకు జరుగుతాయని ఆమె తెలిపారు. జిల్లాలో ఇంటర్ పరీక్షలకు 36,660 విద్యార్థులు హాజరు కానున్నారని వారి కోసం 72 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు అధికారులు డిఆర్‌వోకు తెలిపారు. ఇంటర్ పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు, ఇతర మౌలిక వసతులు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం పరీక్షా కేంద్రాలకు సకాలంలో హాజరయ్యేవిధంగా ఆర్టిసి బస్సులు నడపాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని డిఆర్‌వో తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ కళావతిబాయి, పోస్టల్ శాఖ బాధ్యులు ఆర్. నారాయణ, ఆర్టిసి డిఎం దినేష్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ ఆర్‌సివో విజయలక్ష్మి, మైనార్టీ శాఖ ఆర్‌సివో వెంకట్రామయ్య, విద్యాశాఖ బాధ్యులు భానుప్రకాష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలి

**ప్రజాపక్షం/ఏన్కూరు:** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ తక్షణ అమలు చేయాలనే నినాదంతో తలపెట్టిన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు యంగళ నరేష్ మాదిగ కోరారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ గ్రహీత మందా కృష్ణమాదిగ పిలుపులో భాగంగా లక్షలాది డప్పుల వేలాది గొంతుల గొప్ప ప్రదర్శనకు ఏన్కూరు మండలం ప్రతి గ్రామం నుంచి ప్రతి మాదిగ బిడ్డ, ఎస్సీ ఉప కులాల బిడ్డలు, సామాజిక న్యాయానికి మద్దతునిచ్చే ఎస్సీ, ఎస్టీ, బిసి సామాజిక సంఘాలు భారీ వాహనాలు ఏర్పాటు చేసుకొని డప్పు దళాలతో హైదరాబాద్‌కు కదం తొక్కాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు పూర్ణకంటి మైసారావు మాదిగ, మాజీ మండల అధ్యక్షులు పూర్ణకంటి నాగరాజు మాదిగ, బిసి నాయకులు చింతనబోయిన సీతారాములు, అంజనకుమార్ యాదవ్, జూపాటి శ్రీనివాస్, సాయి మాదిగ, ప్రవీణ్ మాదిగ, రాకేష్ మాదిగ, నాగమణి మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# నవదుర్గాదేవి మందిరంలో వసంత పంచమి వేడుకలు

**ప్రజాపక్షం/బోనకల్:** మండలంలోని నవదుర్గాదేవి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునుంచే భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. మరోవైపు అక్షరాభ్యాసాలకు తీసుకువచ్చిన చిన్నారులతో ఆలయ ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. మందిర అర్చకులు హరి ఫణికుమార్‌శాస్త్రి, లక్ష్మీ కాంత్ దివేదిల ఆధ్వర్యంలో అక్షరాభ్యాస వేడుకలు ఘనంగా నిర్వహించారు. వసంత పంచమి రోజున అక్షరాభ్యాసం చేయిస్తే విద్యావంతులు ఎదుగుతారని ప్రతీతి అని, అందుకే ఈ రోజున సరస్వతి దేవి ఆలయాల్లో పెద్ద ఎత్తున్న అక్షరాభ్యాస కార్యక్రమాలు జరగుతాయని మందిర అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందిర కమిటీ సభ్యులు సూర్యదేవర మోహన్‌రావు, చెన్నా లక్ష్మీ నారాయణసింహారావు, చావా వెంకటేశ్వరరావు, కరివేద పిక్చయ్య, గుండపనేని సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.





# అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్, డిఆర్‌వో ఎ. పద్మజ, డిఆర్‌డివో సన్యాసయ్యలతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణికి సంబంధించి వచ్చిన ప్రతి అర్జీని పరిశీలన చేసి పెండింగ్‌లో లేకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. రఘునాథపాలెం మండలం చింతగట్టు రెవెన్యూ గ్రామానికి చెందిన కె. ద్రౌపది గ్రామంలో తనకు ఎకరం 15 కుంటల వ్యవసాయ భూమి ఉందని ఆ భూమికి రైతు భరోసా డబ్బులు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, గ్యాస్ సబ్సిడీ డబ్బులు, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ నందు జమ కాగా బ్యాంకు వారు ఆ నగదును రుణం క్రింద నిలిపివేయడం జరిగిందని ఆ డబ్బులు తిరిగి ఇప్పించాలని కోరారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన సిహెచ్ మట్టయ్య తనకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్‌లో పేరు తప్పుగా నమోదైందని దీని వల్ల తనకు పింఛన్ రావడం లేదని తనకు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ, ఖమ్మం నగరం వీడియోస్ కాలనీకి చెందిన ఎస్. ప్రసాదరెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తనకు నాల్గవ విడతలో రుణమాఫీ కాలేదని రుణమాఫీ పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు చేశారు. ఆయా అర్జీలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎ. అరుణ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి

**-ప్రాధాన్యత క్రమంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలి**
**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లాలోని పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సత్తుపల్లి, మధిర, వైరా పట్టణాల మున్సిపాలిటీల పనితీరుపై అధికారులతో సమీక్షించారు. మున్సిపాలిటీలలో ఆస్తి పన్ను వసూలు, చేపట్టిన అభివృద్ధి పనులు, పచ్చదనం, త్రాగునీరు సరఫరా, పారిశుధ్య నిర్వహణ, టౌన్ ప్లానింగ్ వంటి పలు విభాగాలపై వివరాలను తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై అధిక ప్రాధాన్యత కల్పించాలని, రోడ్లను శుభ్రంగా ఉంచాలని, రోడ్లపై ఎక్కడ చెత్తాచెదారం, ప్లాస్టిక్ ఉండదానికి వీలు లేదన్నారు. పట్టణంలోని ప్రతి వార్డుకు చెత్త నిర్వహణ కోసం ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని అక్కడ అవసరాలకు అనుగుణంగా సిబ్బంది అవసరమైన వాహనాలు, యంత్రాలు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. మున్సిపాలిటీలో ఆస్తి పన్నుల వసూలు సమీక్షించుకుని వంద శాతం పన్ను వసూలయ్యేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటీలో ఇప్పటి వరకు ఎంత పన్ను వసూలు జరిగింది, గతేడాది కంటే పెరిగిందా, తగ్గిందా, పెండింగ్ ఉండటానికి గల కారణాలు, వాటి వసూళ్లకు చేపట్టే తగు చర్యల గురించి చర్చించి పలు సూచనలు చేశారు. మున్సిపాలిటీలలో చేపట్టిన రోడ్డు విస్తరణ, డ్రైన్ నిర్మాణం, జంక్షన్ల అభివృద్ధి వంటి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ఆమె సూచించారు. మున్సిపాలిటీలో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాకు సంబంధించి సరఫరాలో ఉన్న సమస్యలను ముందుగా గుర్తించి రాబోయే వేసవికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో వైరా, సత్తుపల్లి, మధిర మున్సిపల్ కమిషనర్లు వేణు, సంపత్‌కుమార్, నర్సింహా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

**ప్రజాపక్షం/ తల్లాడ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన ప్రదర్శన చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్లో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఎనిమిదవ సారి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ వర్గాలను, పెట్టుబడిదారి వర్గాలను మెప్పిస్తూ మధ్య తరగతి వర్గాలను ఊరిస్తూ మసిబూసి మారేడుకాయగా మార్చాయని అన్నారు. మౌలిక సమస్యలను వదిలేసిన ఈ బడ్జెట్ పేదలను, నిరుద్యోగులను వంచించిందని, అధిక ధరలను ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయలేని బడ్జెట్అని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో బీహార్‌కు వరాలు కురిపించి తెలంగాణ తదితర రాష్ట్రాలకు మొండిచెయ్యి చూపించిన బడ్జెట్ అని ఆరోపించారు. ప్రతి పతిపక్ష రాష్ట్రాలకు సవతితల్లి ప్రేమను చూపించిన ఈ బడ్జెట్ జిఎస్టీ పేరు మీద విపరీతంగా బాదుడు బాదుతూ వినియోగ వస్తువులన్నింటిని ధరలు పెంచి ఆఖరికి పాప్‌కార్న్‌ను కూడా వదలిపెట్ట



లేదన్నారు. పెట్రోల్, డీజిల్ అత్యధిక టాక్సులు వసూలు చేసి అల్పాదాయ, మధ్యదాయ వర్గాలను విపరీత దోపిడి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు రాయల రాము, పైడపల్లి రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

**ప్రజాపక్షం/ తల్లాడ :** మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో నాగార్జున సాగర్ కింద సాగు చేసిన వరి పొలాలను తల్లాడ వ్యవయాధికారి తాజుద్దీన్, వైరా కెవికె శాస్త్రవేత్తలు రవికుమార్ వారి బృందం సోమవారం గ్రామంలోని వరిపొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. అన్నారుగూడెంలో వేసిన వరి పొలాలు ఏపుగా పెరిగి ఆకు మొత్తం చుట్టుకుని పోయి గిడసబారి ఎండిపోతున్న



మొక్కలను పరిశీలించారు. అతిగా 24డి ద్రావణాన్ని పైరుపై చల్లరాదని, నత్రజని, పోటాస్‌లను పరిమితికి మించి వాడరాదని రైతులకు పలు సూచనలు, సలహాలిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ఆపతి వెంకటరామారావు, దుగ్గినేని సత్యానారాయణ, ఎల్లంకి వెంకటేశ్వర్లు, కొమ్మినేని శ్రీనివాసరావు దొడ్డ చిన్నశ్రీనివాసరావు, కిలారు వెంకటయ్య, పొన్నం వెంకటయ్య, వ్యవసాయ విస్తారణాధికారులు పాల్గొన్నారు.

## పాలకుర్తి ఎమ్మెల్యేని కలిసిన నాగిరెడ్డి, లచ్చిరెడ్డి



**ప్రజాపక్షం/తల్లాడ :** జనగామ జిల్లా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని తల్లాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి, వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి కలిశారు. సోమవారం పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో బంధుత్వం ఉండటంతో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు వెల్లడించారు.

## విగ్రహా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సండ్ర



**ప్రజాపక్షం/ తల్లాడ :** ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మిట్టపల్లి సెంటర్ నందు తల్లాడ మాజీ ఎంపిపి , గంగదేవిపాడు సొసైటీ మాజీ అధ్యక్షులు, ఖమ్మం డిసిఎంఎస్ మాజీ చైర్మన్ స్వర్గీయ రాయల వెంకటశేషగిరిరావు విగ్రహా నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొని విగ్రహా నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయల శేషగిరిరావు సేవలను కొనియాడారు. అనంతరం కుటుంబసభ్యులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపిపి దొడ్డ శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్‌లాల్, టౌన్ బిఆర్ఎస్ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు, జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, కేతినేని చలపతిరావు, నాయుడు శ్రీనివాసరావు, బద్దం కోటిరెడ్డి, వజ్రాల రామిరెడ్డి, ఆదూరి శ్రీను, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మన్ని పరామర్శించిన సండ్ర



**ప్రజాపక్షం/తల్లాడ :** తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి రుద్రాక్ష బ్రహ్మం ఇటీవలే హార్ట్ సర్జరీ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వారి స్వగృహానికి వెళ్ళి సోమవారం పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి దొడ్డ శ్రీనివాసరావు, దుగ్గిదేవర వెంకట్‌లాల్, జివిఆర్, బద్దం కోటిరెడ్డి, కేతినేని చలపతిరావు, తడికమళ్ల రవి, మేడ నర్సింహారావు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల అర్బన్ పార్క్ ఫీల్డ్ విజిట్‌కి రెబ్బవరం విద్యార్థులు




**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం రెబ్బవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 198 మంది విద్యార్థిని, విద్యార్థులను, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పిఎం పాఠశాల పథకంలో భాగంగా అధికారుల సూచనల మేరకు ఖమ్మం వెలుగుమట్ల అర్బన్ పార్క్ ఫీల్డ్ విజిట్‌కి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రవికుమార్, ఫారెస్ట్ అధికారులు విద్యార్థులకి అడవుల పెంపకం, వైల్డ్ లైఫ్ మొదలగు విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు అర్బన్ పార్క్ నందలి వివిధ రకాల ఔషధ, ఇతర మొక్కల ప్రాధాన్యతను తెలుసుకోవడం జరిగింది. ఫారెస్ట్‌లో ఉన్నటువంటి అన్ని రకాల మొక్కలు, వాటి విశిష్టత, జంతువుల జీవన విధానం, అడవులను పెంచడం వలన కలిగేటటువంటి లాభాలు, ప్రస్తుత అభివృద్ధి చెందుతున్న పరిస్థితులకు అనుగుణంగా అడవులను ఎలా పెంచాలి, ఉన్న అడవులను ఎలా పరిరక్షించుకోవాలి అని, మనిషి యొక్క మనుగడకు ఆక్సిజన్ అవసరమని, దానిని మెరుగుపరచడానికి మొక్కలను పెంచడం ఎంతో ముఖ్యమని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రెబ్బవరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్రావు కిరణ్, శ్రీనివాసులు, దొడ్డా వరప్రసాద్, వేదన, సరస్వతి, నర్సింహారావు, పిడి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠామహోత్సవం

**-పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కందాళ**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామం లో నూతనంగా నిర్మాణం చేసిన శ్రీ అలివేలు, మంగతాయారు, వెంకటేశ్వరసమేత ఆలయంలో బొడ్రాయి, ధ్వజంస్థంభం ప్రతిష్టానకు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సోమవారం హాజర య్యారు. తొలుత అక్కడికి వచ్చిన ఆయనకు ఆ గ్రామ మాజీ సర్పంచ్,బిఆర్ఎస్ నాయ కులు కళ్లెం వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మేళతాళలతో ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా కందాళ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బెల్లం వేణు, మాజీ జెడ్పిటీసి యండపల్లి వర ప్రసాద్, ఏదు లాపుం సొసైటీ అధ్యక్షుడు జర్పుల లక్ష్మణ్‌నాయక్, బిఆర్ఎస్ నాయకులు గూడా సంజీవ రెడ్డి, ముత్యం పెద్ద కృష్ణారావు, తేజావత్ ఎల్లయ్యనాయక్, గుండు శ్రీను, ఉపేందర్, అక్కిన పల్లి వెంకన్న, కొనకటి కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రాప్ బుకింగ్ విధానం పరిశీలన



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం సోమవరం గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య సోమవారం వైరా వ్యవసాయ సహాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణశ్రీతో కలిసి డిజిటల్ క్రాప్ బుకింగ్ విధానాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో క్రాప్ బుకింగ్ విధానాన్ని అమలు చేయాలని అయిన సూచించారు. ఈ విధానం వలన రైతులకు , పంట నమోదు కార్యక్రమం ఉపయోగంగా ఉంటుందని తెలిపారరు. పండించిన పంటలు కొనుగోలు చేసేటప్పుడు రైతులకు ఏ విధంగా ఇబ్బంది లేకుండా ఉండేందుకు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. అనంతరం వరి పంటలో నేరుగా వెదజల్లే పద్ధతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ అధికారి మయాన్ మంజుఖాన్, ఏఈవోలు రాజేష్, వాసంతి, రైతులు శ్రీనివాసరావు, కొల్లి నర్సింహారావు, గొల్లపూడి వెంకటేశ్వర్లు, జవ్వాజి జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి ధరలు పతనం..!

**-పెట్టుబడి కూడా వెళ్లే పరిస్థితి లేదు...?**
**-రైతుల ఇంటి ఆవరణలోనే పత్తి నిల్వ**
**-ప్రారంభంలో ఫర్వాలేదనిపించినా.. క్రమక్రమంగా తగ్గుముఖం**
**-మార్కెట్‌కు అంతంత మాత్రంగానే వస్తున్న దిగుబడులు**
**-క్వింటాకు రూ.7 వేలు చెల్లించాలని పత్తి రైతుల డిమాండ్**



**ప్రజాపక్షం/కరకగూడెం:** పత్తి ధరలు పతనం కావడంతో అన్నదాతలు ఇంట్లోనే పంట దిగుబడు లను నిల్వ చేసుకుంటున్నారు. ప్రారంభంలో కొంత ఫర్వాలేదనిపించినా.. క్రమ క్రమంగా తగ్గుముఖం పడుతూ వస్తున్నాయి. గత నాలుగైదు రోజుల క్రితం వరకు క్వింటా పత్తి ధర రూ.7,500/లకు చేరింది. ప్రస్తుతం పత్తి ధర రూ. 6000/లు పలుకు తుంది. దీంతో పత్తిని అమ్మేందుకు రైతులు ఆసక్తి చూపడం లేదు. ప్రారంభంలో రూ.7500లు పలికిన ధర, రూ.6500/కి పైగా పడిపోయింది. వ్యవ సాయమే ప్రధాన జీవనాధారమైన మండలంలోని పత్తి పంట సాగు ప్రధానం కనిపిస్తుంది. మండలంలో సాధారణ సాగు విస్తీర్ణం 80 వేల 8 వందల ఎకరాలకుపై కాగా, ఈ సారి ఎకరాలలో పత్తి పంట సాగైంది. దీంతో పెద్ద ఎత్తున క్వింటాళ్ళ పత్తి దిగుబడులు వస్తాయని వ్యవసాయశాఖ అంచనా వేసింది. కానీ ఇప్పటి వరకు పత్తిని తక్కువగా క్వింటాళ్ళ వరకు మాత్రమే పత్తిని కొనుగోలు చేశారు. అదే గతేడాది రైతులు పెద్ద ఎత్తున నిల్వ ఉంచారు. ఇలాంటి పరిస్థితులతో పరిశ్రమలను నడపలేమంటూ వ్యాపారులు పేర్కొంటున్నారు.

### తారుమారైన అంచనాలు...

ఈసారి పత్తి పంట కొనుగోళ్ళను అధికారులు ముందుగానే ప్రారంభించినప్పటికీ ఆశించిన స్థాయిలో మార్కెట్ కు రావడం లేదు. దీంతో అంచనాలు తారుమారవుతున్నాయి. గడిచిన మూడు నెలల్లో అతి తక్కువ పత్తిని కొనుగోలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం అతి తక్కువ కొనుగోలు చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. అంతే కాకుండా మరో రెండు నెలల్లో పత్తి కొనుగోలు ప్రక్రియ ముగిసిపోయే అవకాశం ఉంది. మార్చి నెల చివరి వరకు మండలంలోని పత్తి కొనుగోళ్ళు పూర్తి కానున్నాయి. అంటే రాబోయే రోజుల్లో 4 లక్షల క్వింటాళ్ళకు పైగా పత్తిని కొనుగోలు చేయాల్సి ఉంది. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇది సాధ్యమయ్యే పని కాదని వ్యాపార వర్గాలు పేర్కొంటు న్నాయి. పొరుగున్న ఉన్న మహారాష్ట్రకు పంటను తర లించి అమ్ముకోవాలన్నా.. అక్కడకు కూడా ఆశించిన స్థాయిలో ధర రావడం లేదంటున్నారు. కేవలం క్వింటాకు రూ. రెండు, మూడు వందల వరకే తేడా కనిపిస్తుంది. దీంతో రవాణా ఛార్జీలకే సరిపోతుందని రైతులు అంటున్నారు. ధరలు పడిపోవడంతో పంటను అమ్ముకోలేక ఇళ్ళలో నిల్వ చేసుకోలేక ఆరుబయటనే నిల్వ చేసుకుంటూ ధర కోసం ఎదురు చూస్తున్నారు. ఏదైనా జరగకూడని ప్రమాదం జరిగితే పరిస్థితి ఏమిటన్న ప్రశ్నలు కూడా ఉత్పన్నమౌతున్నాయి.

### ఆందోళనకు సిద్ధమవుతున్న రైతులు...

నామ మాత్రంగానే మద్దతు ధరలు ప్రకటించి ప్రభు త్వాలు చేతులు దులుపుకుంటున్నాయని, పత్తి పంటకు మరింతగా ధర కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. వాణిజ్య పంటగా పిలిచే పత్తి పంట ఆదాయంతోనే మండల రైతుల పెళ్ళిళ్ళు, అప్పులు తీర్చడం, ఇతర అవసరాలు, ధర కలిసి వస్తే స్థిరాస్థుల కొనుగోలు లాంటి పనులకు శ్రీకారం చుడతారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏమీ చేయలే మన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే ఈసారి జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రారంభంలోనే పత్తి పంట తీవ్రంగా దెబ్బతిని నష్టపోయాయని రైతులు వాపోతున్నారు. దీనికి తోడు ఆశించిన ధర లేక పోవడంతో ఏ మాత్రం కలిసి రావడం లేదంటున్నారు. విత్తనాలు, ఎరువులు, పిచి కారి మందుల ధరలు కూడా అమాంతంగా పెరిగిపో వడంతో పెట్టుబడి ఖర్చులు పెరిగిపోయాయని చెబుతున్నారు. గతంలో పత్తి పంట వద్దని ప్రచారం చేసిన ప్రభుత్వమే గత రెండు, మూడేళ్ళుగా పత్తిని ప్రోత్సహిస్తూ వస్తుంది. దీంతో రైతులు కూడా పత్తి సాగు వైపే మొగ్గు చూపారు. కానీ ధరలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్న విమర్శలు వస్తున్నాయి. పొరుగున ఉన్న ఇటీవల పత్తి రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగడం దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. అదే విధంగా త్వరలోనే మండల రైతులు కూడా జాతీయ రహదారిని ముట్టడించి నిరసన తెలిపేందుకు సిద్ధమవుతు న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయమై కల్పిం చుకుని గతేడు మాదిరిగానే కనీసం క్వింటాకు రూ.10 వేల వరకైనా ధర దక్కేలా చర్యలు తీసుకో వాలని పత్తి రైతులు కోరుతున్నారు.

### ఆశించినంత స్థాయిలో ధరలు లేవు : శరత్ బాబు, రైతు



రంగంలోకి దిగినా ఆశించిన స్థాయిలో ధర లేకపో వడంతో అమ్మేందుకు రైతులు ఆసక్తి చూపటం లేదు. అంతర్జాతీయ మార్కెట్లో ఒడిదుడుకుల కార ణంగా పత్తి ధరలు భారీగా పడిపోతున్నట్లు మార్కెట్ వర్గాల్లో చర్చ జరుగుతుంది. అంతర్జాతీ యంగా దిగుమతులు పెరిగిపోవడమే ఇలాంటి పరిస్థితికి కారణమన్న అభిప్రాయాలు వ్యక్త మవు తున్నాయి.

### ధర లేకనే నిల్వ చేసుకుంటున్నాం : కొమరం సమ్మక్క, రైతు



ఈ ఏడు పత్తికి ప్రారంభం మంచి ధరనే పలికినా.. ఆ తరువాత తగ్గుముఖం పట్టింది. దీంతో ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదు. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు పడిపోవడం తోనే పత్తికి ధర పెర గడం లేదంటున్నారు. కనీసం రూ.8 వేల వరకైనా ధర ఉంటేనే గిట్టుబాటవుతుంది. ప్రభుత్వం నామ మాత్రంగానే మద్దతు ధరను పెంచు తోంది. ఇప్పు డున్న ధరను రెండింతలు చేసినా ఫర్వాలేదు. అసలే అంతంతమా త్రంగా దిగుబడులు వస్తు న్నాయంటే ధరలు కూడా లేకపోవడంతో నష్ట పోవాల్సి వస్తుంది. ఇప్పుడు 6000 నుండి 6500 మధ్యలో ఉన్నది. ప్రభుత్వం ఆదుకోవాలి.

# అవుట్ సోర్సింగ్ దందా..!?

**-సర్కారు శాఖల్లో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం**
**ప్రేక్షక పాత్రలో అధికారులు**

**ప్రజా పక్షం/మణుగూరు రూరల్:** సర్కారు కొలువంటే ఎగిరి గంతేస్తారు. ఎంత ఖర్చు పెట్టుకోడానికి కూడా సిద్ధంగా ఉంటారు. సర్కారు కొలువులో చేరా మంటే బతుకులు బాగుపడతాయని, కష్టాలు తీరుతాయని కలలు కంటారు. ఇందు కోసం అప్పులు చేయడానికి కూడా వెనకాడరు. ఈ నేపథ్యంలో చాలా మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగమంటే సర్కారు ఉద్యోగంగానే భావిస్తారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కొందరు అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు నిర్వాహకుల ఆగ డాలు క్రమంగా మితిమీరిపోతున్నాయి. బాధ్యత కలిగిన కొందరు ఉన్నతాధికా రులు కుర్చీలకు అతుక్కు పోతుండంతో అడిగేవారు లేక ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో కోలు వుకో రేటు నిర్ణయించి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇదంతా అధికారులకు తెలిసినా తమకేం తెలియదన్నట్టు పట్టించుకోవడం లేదు. ఇదిలా ఉంటే పైరవి కారులు కొందరు ఆ ఉద్యోగం, ఈ ఉద్యోగం ఇప్పిస్తామని చేతి వాటం ప్రదర్శి స్తున్నారు. ప్రధానంగా ఆస్పత్రులు, సింగరేణి, మున్సిపల్, రెవెన్యూ తదితర శాఖలలో ఈ దందా యథేచ్ఛగా కొనసాగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఉద్యోగుల నుంచి అడిగినంత డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ఉద్యోగ నియామకాలకు ఉద్యోగార్హత పేరిట పరీక్షలు నిర్వహిస్తూ నిరుద్యోగులకు గాలం వేయడంలో కొన్ని అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టర్లు అతి తెలివిగా వ్యవహ రిస్తున్నారు. డబ్బులు తీసుకుంటూ కూడా నిరుద్యోగులను బుట్టలో వేసుకునేం




దుకు తెర వెనకాల అనేక నాటకాలు ఆడుతున్నారు. ఇదిలావుంటే అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల విషయంలో కొందరు కాంట్రాక్టు నిర్వాహకులు అమ్మాయిలను లోబర్చుకోడంలో చాలా తెలివిగా వ్యవహరిస్తున్నారనే ఆరోప ణలు కూడా వినవస్తున్నాయి. మంచి ఉద్యోగం ఇస్తామని, కోరుకున్న ఉద్యో గంలో నియమిస్తామని ఇలా అనేక రకాలుగా నమ్మబలికి, ఆశలు చూపి ఆఫీ సుల చుట్టూ తిప్పుకుని వాళ్ళ బలహీనతలను ఆసరా చేసుకుని కొందరు యువ



తులను లోబర్చుకుంటున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. అంతేకాదు కాంట్రాక్టు నిర్వాహకులతో కొందరు నేతల అండదండలు ఉండటం వల్ల ఆయా నిర్వాహకులు రెచ్చిపోతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో వరుస కాంట్రా క్టులు కూడా వారికే చెందుతున్నట్లు పలువురు బాధిత ఉద్యోగులు ఆరోపిం చారు.

# జిల్లాలో యథేచ్ఛగా రియల్ దందా..!

**-ప్రభుత్వ, అసైన్డ్ భూములు హాంఫట్**
**-రెవెన్యూ అధికారులను పక్కదోవ పట్టిస్తున్న కబ్జాకోరులు**
**-సర్వే నిర్వహిస్తున్నాం : తహసీల్దార్**



**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలోని పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచలో రియల్ దందా యథేచ్ఛగా సాగిపోతోంది. గత ప్రభుత్వ పాలనలోనే ఈ తంతుకు శ్రీకారం చుట్టినట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. అప్పట్లో రెవెన్యూ అధికారులను ప్రక్కదోవపట్టించి ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో యథేచ్ఛగా అక్రమ వెంచర్లు వేసినట్లు సమాచారం. గత పాలనలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ, అసైన్డ్, భూదాన్, దేవాదాయ, సీలింగ్ భూములపై విచారణ చేపట్టి ప్రస్తుత ప్రభుత్వం ఆదీనంలో తీసుకుం టుందని భావించినప్పటికీ మచ్చుకైనా ఆదిశగా అడులేసినట్లు కనిపిం చడం లేదు. ప్రస్తుతం మరికొన్ని భూములు ఎకరాలకు ఎకరాలు అన్యా క్రాంతం అవుతున్నట్లు పలు వార్తలు గుప్పుమంటున్నాయి. సర్వేనెం బర్లను కూడా మార్పుచేసి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారనే ప్రచారం సాగుతోంది. కార్పోరేషన్ ఏర్పాటైతే ఇక్కడి భూములకు పెద్ద ఎత్తున ధర పలిగే అవకాశం ఉండటంతో కొందరు కబ్జాలకు సైతం పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. వీటిపై విచారణ చేపట్టాల్సిన అధికా రులు నిమ్మకుండటంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

### సర్వే జరుగుతోంది : వివేక్, తహశీల్దార్...

భూములు అన్యాక్రాంతమైనట్లు పెద్ద ఎత్తున వార్తలు వస్తుండటంతో వాటి ఆధారంగా సర్వే నిర్వహిస్తున్నామని తహశీల్దార్ వివేక్ తెలిపారు. ఇప్పటికే పదిమంది సర్వేయర్లు సర్వేలో పాల్గొంటున్నారని, ఎలాంటి అవకతవకలు జరిగినట్లు తేలినా తక్షణమే చర్యలు తీసుకుని ఆ భూము లకు రక్షణ కల్పిస్తామని "ప్రజాపక్షం"కు చెప్పారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి కృషి : కలెక్టర్

**ప్రజాపక్షం/భద్రాచలం :** ప్రజావాణిలో అందిన ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమ వారం ఐడిఓసి సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి కార్యమాన్ని నిర్వహించి జిల్లా నలు మూలల నుండి తరలి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన సంబంధిత అధికారు లకు బట్వాడా చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణిలో వచ్చిన ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. పరిష్కారించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, పరిష్కారా నికి నోచుకోని వాటిపై సమగ్ర నివేదికలు సమర్పించాలన్నారు. వచ్చిన ప్రతీ దరఖాస్తును రిజిష్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోడ్ ముగియగానే అర్జీల పరిష్కారానికి కృషి

**- ఐటిడిఏ పిఓ రాహుల్**

**ప్రజాపక్షం/భద్రాచలం :** వివిధ ప్రాంతాల నుండి వచ్చి గిరిజనులు అందించిన దరఖాస్తులను ఎన్నికల కోడ్ ముగియగానే పరిష్కరించేం దుకు కృషి చేయనున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తెలి పారు. సోమవారం ఐటిడిఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వ హించిన గిరిజన దర్బారుకు హాజరైన ఆయన పలువురు గిరిజనుల నుండి విన్నపాలు స్వీకరించి పరిశీలించారు. అనంతరం ఆయా శాఖ లకు సంబంధించిన యూనిట్ అధికారులకు వాటిని బట్వాడా చేశారు. అనంతరం పిఓ మాట్లాడుతూ ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నం దున గిరిజన సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను మాత్రమే స్వీక రించినట్లు చెప్పారు. ఎక్కువ శాతం గిరిజనులు పోడుభూముల పట్టాలు, గిరివికాసం, స్వయం ఉపాధిద్వారా జీవనోపాధికి సంబంధిం చిన దరఖాస్తులు సమర్పించినట్లు చెప్పారు. ఎన్నికల కోడ్ ముగియ



గానే వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకో నున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ జనరల్ డేవిడ్ రాజు, డిడి మణెమ్మ, ఆర్‌సిఓ నాగార్జునరావు, ఎస్‌డిసి రవీంద్రనాద్, ఈఈ చంద్రశేఖర్, ఎస్ఓ భాస్కర్‌తో పాటు వివిధ యూనిట్ల అధికారులు పాల్గొన్నారు.

# క్షతగాత్రులకు అండగా ఎంఎల్ఏ డా.తెల్లం

**- పరీక్షించి, వైద్యశాలకు తరలించి..**
**- ప్రశంసలు అందుకుంటున్న ప్రజా సేవకుడు**

**ప్రజాపక్షం/భద్రాచలం :** ప్రమాద క్షతగాత్రులకు స్థానిక ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు కొండంత అండగా నిలిచారు. నియోజకవర్గ పర్య నలో భాగంగా సోమవారం చర్ల మండలంలో ఆయన పర్యటించేం దుకు వెళుతున్న క్రమంలో టాటా మ్యాజిక్, మోటార్ సైకల్ ఎదురెదు రుగా ఢీ కొట్టుకున్న సంఘటనలో ఇరువులు వ్యక్తులు గాయాలపాలై రోడ్డు ప్రక్కకు పడిపోయారు. రక్తమోడుతున్న వారిని గమనించిన ఎంఎ ల్ఏ తన వాహనాన్ని ఆపి క్షతగ్రాతుల ఆరోగ్య పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. వెంటనే తన వ్యక్తిగత సహాయకుల సహకారంతో దగ్గ ర్లోని సత్యనారాయణ పురం ప్రభుత్వాస్పత్రికి తనకారుల తరలించారు. వైద్య వృత్తిలో ఉంటూ అనేక మంది పేద ప్రజలకు సేవలందించిన డా.తెల్లం వెంకట్రావు ప్రజా సేవలోకి అడుపెట్టి భద్రాచలం ఎంఎల్ఏ గెలుపొందారు. తన వృత్తిపై ఉన్న మక్కువతో క్షతగాత్రులను స్వయంగా పరిశీలించి ప్రాణాలు నిలిపేందుకు కృషి చేసిన తీరును



పలువురు ప్రశంసిస్తున్నారు. పేద కుటుంబం నుండి వచ్చిన వెంకట్రావు ఈ ప్రాంత పేదలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించడమే కాకుండా ఇప్పుడు ప్రజా నాయకునిగా ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దఎత్తున కృషి చేస్తున్నారు. పేదల వైద్యునిగా పేరుకున్న ఆయన ఇప్పుడు పేదల ప్రజా సేవకునిగా ఎదుగుతున్నారని పలువురు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.

## బాధిత ఎలక్ట్రీషియన్‌కు ఆర్థిక చేయూత



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** ఇటీవల అనారో గ్యానికి గురైన ఎలక్ట్రీషియన్‌కు ఆర్థిక సాయం అందజేశారు. సోమవారం తిప్ప నపల్లి గ్రామా నికి చెందిన ప్రైవేటు ఎలక్ట్రిషన్ నిర్వహిస్తున్న హబీబ్‌ను పరామర్శించి రూ 10వేల ఆర్థిక సహాయం అందజే సినట్లు ఆ సంఘం అధ్యక్షులు ఎస్‌కే ఆసిఫ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ యూనియన్‌లో సభ్యులుగా ఉన్న వారికి ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి యూనియన్ అండగా ఉంటామని అన్నారు. యూనియన్‌కు సభ్యత్వ రుసుము చెల్లించి సభ్యులుగా చేరాలన్నారు. ఈకార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు బాబురావు, వెంకటాచారి, వీరేంద్ర, నజీర్, షబ్బీర్, షావలి తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన డాక్టర్ గుగులోత్ శేఖర్




**ప్రజాపక్షం/కారేపల్లి:** ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా గుగులోత్ శేఖర్ బాధ్యతలు చేపట్టారు. ఆసుపత్రి సూపరిండెంట్ హర్షవర్ధన్, మరొక సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రాం నివాస్ సమక్షంలో సోమవారం బాధ్యతలు చేపట్టారు. వారిని సింగరేణి మండల భాగ్యనగర్ తండా గ్రామ యువకులు గుగులోత్ హారు, బానోత్ రాజేష్, గుగులోత్ సురేష్, గుగులోత్ చక్రి శుభాకాంక్షలు తెలిపారు.

## లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయ కులు పోతుగంటి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. ఎస్‌కేయం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా సోమవారం సిపిఎం కార్యాలయంలో సిపిఎం, సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక విధానాలను వ్యతిరేకించాలని నిరసిస్తూ ఫిబ్రవరి 5న మండల కేంద్రంలోని జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీసం వేతనం రూ 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వూకంటి రవికుమార్, నిమ్మల మధు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ నాయకులు యర్రగొర్ల రామారావు, సత్రబోయిన వెంకటేశ్వర్లు, నకరికంటి నాగేశ్వరరావు, శనగని వినోద్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ భారత వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో కొత్తగూడెం వాసికి చోటు




**ప్రజాపక్షం/భద్రాచలం :** సోషల్ మీడియా యూట్యూబ్‌లో 250 పాటలు రచించి, ఆల పించి పోస్టు చేసినందుకు గానూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి చెందిన లిరిక్ రైటర్ కల్యాణ్ సుమిత్రకు దక్షిణ భారత వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. ఈ మేరకు హైదరాబాద్‌లో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఆమెను సత్కరించి సన్మానించి పురస్కారాన్ని అందించారు. అరుదైన పురస్కారాన్ని అందించిన వారిలో హైదరాబాద్ అడి షనల్ డిసిపి రాందాస్ తేజావత్ తో పాటు ప్రముఖ న్యాయమూర్తి బూర్గుల మధుసూధన్ రావు, దైవజ్ఞశర్మ, మేకప్ ఆర్టిస్ట్ చిత్తోజి రాజేష్ తదితరులున్నారు. ఈ సందర్భంగా పుర స్కార గ్రహీతం కళ్యాణ సుమిత్ర మాట్లాడుతూ ఈ స్థాయికు చేరుకునేందుకు అహర్నిశలు కృషి చేశామని, ఇందుకు అందరి సహాయ సహకారాలు అందాయని చెప్పారు. ఈ పుర స్కారం మరింత బాధ్యతను పెంచిందని, రాబోయే రోజుల్లో మరిన్ని చక్కటి గీతాలు రచిం చిన ఆలపించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఇప్పటికే నూతనంగా నిర్మాణమ వుతున్న రెండు పెద్ద సినిమాలకు పాటలు రాసే అవకాశం దక్కడం మరింత ఆనందంగా ఉందని, తమను ఇప్పటి వరకు అనేక మంది ప్రోత్సహిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఇదే ప్రోత్సాహాన్ని అందించాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పేరు ప్రతిష్టలు తెచ్చేందుకు శక్తివంచన లేకుండా కష్టపడతామని చెప్పారు.

# మోడీ తెచ్చిన నల్లచట్టాలను రద్దు చేయాలి



**ప్రజాపక్షం/మణుగూరు:** మోడీ ప్రభుత్వం తెచ్చిన రైతు, కార్మిక వ్యతిరేక నల్లచట్టాలు రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 5 వ తేదీన జాతీయ సంఘాల ఐక్య కార్యాచరణ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేయాలని కోరుతూ సోమవారం సిపిఐ కార్యాలయం లో జరిగిన అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సరెడ్డి పుల్లారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివ రావు, టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి, ఇఫ్టూ జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం

### 5వ తేదీన మణుగూరులో నిరసన

కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేస్తుందని , కార్మిక చట్టాలను తుంగలో తొక్కి 44 చట్టాలను నాలుగు చట్టాలుగా నాలుగు లేబర్ కోడలుగా క్రోడీకరించి అమలు చేస్తుందని, రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ రైతుల నోట్లో మట్టి పడుతుందని ఈ విధానాలను నిరసిస్తూ జాతీయ కమిటీ ఈనె ల 5వ తేదీన మణుగూరులో నిరసన కార్యక్రమం చేయనున్నామని దీనికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయల భిక్షం, గౌరవ అధ్యక్షులు తోట రమేష్ ,కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, రైతు సంఘం జిల్లా నాయకులు ఎడారి రమేష్, దండగుల బాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పసునూరి లక్ష్మి రెడ్డి, సిఐటియు నాయకులు రవి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొల్లం రాజు, టి .యు. సి. ఐ. మండల నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, ఇఫ్ట్యూ జిల్లా నాయకులు నల్ల రమేష్, సాధన పల్లి రవి తదితరులు హాజరై మాట్లాడారు.

# వెలుగుమట్ల పార్కును సందర్శించిన విద్యార్థులు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** వెలుగుమట్ల అర్బన్ పార్కును రఘునాథ పాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు సందర్శించారు. ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పిఎంఎస్ హెచ్ఆర్ఐ) కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఫీల్డ్ విజిట్‌లో భాగంగా అర్బన్ పార్కుకు తీసుకెళ్లడం జరిగిందని హెచ్ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ పథకంలో 28 పాఠశాలలు ఎంపిక కాగా ఈనెల ఎనిమిది వరకు జిల్లాలోని మూడు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి సందర్శనలకు విద్యార్థులను జిల్లా అధికారులు తీసుకెళ్లనున్నారు. అందులో భాగంగా రఘునాథపాలెం పాఠశాల విద్యార్థులు వెలుగుమట్ల అటవీ అర్బన్ పార్కును సందర్శించారు. అక్కడ బోటానికల్ గార్డెన్, అటవీ పార్కు ప్రాంతాన్ని, వాచ్ టవర్ తదితర వాటిని విద్యార్థులు వీక్షించారు. అటవీ శాఖాధికారులు పర్యావరణ పరిరక్షణకు అడవులు, వాటి ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి వాటిని పాఠ్యాంశాల ద్వారా నేర్చుకోవడంతో పాటు క్షేత్ర స్థాయిలో ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కలుగుతుందని హెచ్ఎం తెలిపారు. రఘునాథపాలెం ఎంఈవో రాములు సారధ్యంలో హెచ్ఎం విద్యార్థులను పార్కు సందర్శనకు తీసుకెళ్లారు. అదనపు కలెక్టర్ శ్రీజ, డిఈవో సోమశేఖర శర్మ, ఏఎంవో రవికుమార్, సిఎంవో రాజశేఖర్, జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పాఠశాలల్లోని విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటనలకు తీసుకెళ్లేవిధంగా చర్యలు తీసుకుంటున్నారు.

# బాండ్ల ధరలు పిరం

**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** కొత్తగూడెం సబ్ రిజిస్ట్రర్ ఇలా కాలో 38 మంది బాండ్ పేపర్ల విక్రయదారులు ఉన్నారు. కొత్తగూడెం పట్టణం, పాల్వంచ, జూలూరుపాడు, సుజాతనగర్, చంద్రుగొండ, అశ్వరావుపేట, దమ్మపేట మండలాలలో 38 మంది బాండ్ పేపర్ల లైసెన్సుదు విక్రయిదారులు ఉన్నారు. వృత్తిపరమైన నిబంధనలకు వ్యాపార సంబంధాలకు వాహన, భూ క్రయ విక్రయాలకు బాండ్ పేపర్లను వినియోగిస్తుంటారు. ప్రభుత్వం వారు బాండ్ పేపర్ల విక్రయదారులకు ఐదు శాతం కమిషన్ ఇస్తుంటారు. అయినను ఈ విక్రయిదారులు 100 రూపాయల బాండు పేపర్ ను 140 రూపాయలకు, 50 రూపాయల బాండ్ పేపర్ ను 80 రూపాయలకు, 20 రూపాయల బాండ్ పేపర్ ను 50 రూపాయలకు అమ్ముతూ కొనుగోలుదారుల జేబులకు తూట్లు పోడుస్తున్నారు. రోజువారిగా ఈ బాండ్లు కొన్ని వందల సంఖ్యలో విక్రయాలు జరుగుతుంటాయి. అయితే సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో




స్టాంపు లు అందుబాటులో లేకపోవడంతో చాలామంది విక్రయదారులు ఏజెంట్ల నుండి స్టాంపులను కొనుగోలు చేస్తున్నారు.ఇదే అదునుగా చేసుకొని ఏజెంట్లు వాళ్ళ ఇష్ట రీతిలో స్టాంపులను విక్రయిస్తున్నారు. ఇదేమిటి అని అడిగితే ఏజెంట్ల సమాధానం ఆఫీస్ మొదలుకొని ఎన్నో రకాల ఖర్చులున్నాయి. అందుకనే ఈ రేట్లకు అమ్ముతున్నామని అనడం పలు అనుమానాలకు దారితీస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్టాంపు విక్రయ ఏజెంట్ల పై శాఖా పరమైన చర్యలు తీసుకొని స్టాంపు కొనుగోలుదారుల జేబులకు చిల్లు పడకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# గ్రంథాలయానికి నూతన దంపతులు విరాళం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రఘునాథపాలెం మండల పరిధిలోని చిమ్మపుడి గ్రామంలో గల ఇటికాల విశ్వనాథాచారి గ్రంథాలయానికి నూతన దంపతులు విరాళం అందించారు. గ్రామంలో గత 12 ఏళ్లుగా గ్రంథాలయానికి వివాహం చేసుకున్న నూతన దంపతులు తొలుత గ్రంథాలయాన్ని సందర్శించి తమ వంతుగా విరాళం అందించడం అనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా గ్రామంలో వివాహం చేసుకున్న దంతాల నవీన్ మంజుల దంపతులు సోమవారం గ్రంథాలయానికి పెళ్లి బట్టలతో సందర్శించారు. తమ వంతుగా రూ.2,116 విరాళంగా అందించారు. ఈ సందర్భంగా నూతన జంటను గ్రామస్తులు అభినందించారు. ఇప్పటి వరకు గ్రంథాలయం కోసం వివాహం చేసుకున్న 60మంది నూతన జంటలు తమ వంతుగా గ్రంథాలయానికి వారి స్థోమత బట్టి రూ. 5వేల నుంచి రూ. 10వేల వరకు విరాళం అందించినట్లు తెలిపారు.

# అండర్ 14 టెన్నిస్ జోనల్ మీట్‌లో ప్రతిభ చూపిన చిన్నారులు



**ప్రజాపక్షం/పాల్వంచ:** జోనల్ మీట్ టెన్నిస్ క్రీడల్లో ప్రతిభ చూపిన చిన్నారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందించారు. జనవరి 24, 25 తేదీల్లో ఖమ్మంలోని శ్రీచైతన్య గ్లోబల్ విస్టా స్కూల్ ఆధ్వర్యంలో జోనల్ మీట్ క్రీడలు జరిగాయి. అండర్ 14 టెన్నిస్ విభాగంలో నారాయణ స్కూల్ ఆరవ తరగతి విద్యార్థిని ప్రవసి ప్రథమ బహుమతి, నవ భారత్ పబ్లిక్ స్కూల్ ఏడవ తరగతి విద్యార్థిని బొమ్మ భానుశ్రీ ద్వితీయ

### -జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందనలు

బహుమతి సాధించారు. అదేవిధంగా ఆలిండియా టెన్నిస్ టోర్నమెంట్ 55 ప్లస్ వయస్సు విభాగంలో ద్వితీయ బహుమతి గెలుచుకున్న ఒలంపిక్ టెన్నిస్ అసోసియేషన్ చీఫ్ కోచ్ అన్నం వెంకటేశ్వర్లును కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టెన్నిస్ కోచ్ అన్నం వెంకటేశ్వర్లుపై మరిన్ని బాధ్యతలు పెరిగాయని క్రీడలకు అవసరమైన సామాగ్రి కోసం అసోసియేషన్ సాయాన్ని పొందవచ్చునని తెలిపారు. ఫిబ్రవరి ఆరు నుంచి తొమ్మిది వరకు కొత్తగూడెం హనుమాన్ బస్తీ ఇండోర్ మైదానంలో 35 నుంచి 85 వయస్సు గల క్రీడాకారుల కోసం రాష్ట్ర స్థాయి వెటరన్ బ్యాడ్మింటన్ పోటీలు జరగనున్నట్లు వెల్లడించారు. ఈ పోటీలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా ఆహ్వానించబడినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒలంపిక్ జిల్లా అసోసియేషన్ సెక్రటరీ ఆర్. రాజేంద్రప్రసాద్, టెన్నిస్ కోచ్ డేనియల్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** లక్ష్మీ దేవిపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది జీవో నెంబర్.51ని రద్దు చేయాలని చేస్తున్న సమ్మెకు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోధర్ వైస్ చైర్మన్ అన్వర్‌పాషా, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్‌పాషా, మునీర్, మాజీ సర్పంచ్ తాదూరి రజాక్, వినోద్, మహబూబ్‌పాషా, మెరుపు రమేష్, పొదిలి వెంకటాచలం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం



**ప్రజాపక్షం/బోనకల్:** మండల పరిధిలోని చిన్న బీరవల్లి కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన పేరబత్తిని నీలమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం సోమవారం అందజేశారు. ఈ ఆర్థిక సాయాన్ని చంద్ర శ్రీలక్ష్మీ , చంద్ర కిరణ్, మర్సకట్ల సంజీవరరావుల సహకారంతో వారి చేతుల మీదుగా అందజేశారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటామని తెలిపారు. పేదల ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గతం బాలరాజు, నాయకులు చంద్ర వెంకట్రావ్, బుద్ధ బుపాల్, ఖమ్మంపాటి యోహాన్, సోమశాంతయ్య, సత్యనారాయణ, లింగాల అంజి, యూత్ నాయకులు ముళ్లపాటి అబ్రహాం, గుజ్జు సురేష్, పాగి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్నకు పాయం నివాళి



**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన చాత్రధ వెంకన్న మొండికుంట గ్రామంలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారి స్వగృహానికి వెళ్లి వెంకన్న పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి భిక్షమయ్య, నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతపై ఉద్యమించాలి




**ప్రజాపక్షం/చింతకాని :** మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఏపూరి లతా దేవి పేర్కొన్నారు.ఆదివారం రాత్రి చింతకాని మండలం నేరడ గ్రామంలో గ్రామశాఖ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏపూరి లతాదేవి మట్లాడుతూ ఆడపిల్లకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు చేయాలన్నారు.దేశంలో పబ్లో బహిరంగ డ్రగ్స్ , గంజాయి లభించడంతో వాటికి బానిసలైన యువత మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారన్నారు. నిత్యం ఏదో ఒకచోట మహిళలపై ఆకృత్యాలు జరుగుతున్నాయన్నారు.వాటిని నిర్మూలించడంతో మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.మహిళా చట్టాలను పటిష్టపరచాలన్నారు. మహిళా సాధికారత కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అనంతరం గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షురాలిగా చిర్రా ధనలక్ష్మి, కార్యదర్శిగా శీలం రాజ్యంతో పాటు మరో 8 మందితో నూతన కమిటిని ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యేఉరాలు పోటు కళావతి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, మండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జునరావు, మండల సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు, శాఖ కార్యదర్శి షేక్ దస్తగిరి నాయకులు మట్టా రవి,పెరిక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు



**ప్రజాపక్షం/చింతకాని :** నాగులవంచ శ్రీ ఆదర్శ హైస్కూల్‌లో వసంత పంచమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సరస్వతీదేవి చిత్రపటానికి పూలమాలవేశారు. వసంత పంచమి విశిష్టతను పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్‌కుమార్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చావా అరుణ్‌కుమార్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి నుండి భద్రాద్రి కళాభారతి నాటకోత్సవాలు


(ఫైల్)



**- 23 ఏళ్లుగా కొనసాగుతున్న ప్రస్థానం**
**- అంత రాష్ట్రస్థాయిలో మంచిగుర్తింపు**

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఆర్టిసి చిరుద్యోగులు మార్పు కోసం మంచి ప్రయత్నాన్ని కొనసాగిస్తున్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాళాశాల వేదికగా భద్రాద్రి కళాభారతి ఆధ్వర్యంలో నేటి నుండి 23వ అంతరాష్ట్ర స్థాయి నాటకోత్సవాలు ప్రారంభం కానున్నాయి. అంతరించిపోతున్న నాటకోత్సవాలను బ్రతికించేందుకు, సమాజంలో కొంతైనా మార్పు తెచ్చేందు చిన్న వేదికగా మొదలైన చిరు ప్రయత్నం అంతరాష్ట్ర స్థాయికి ఎగబాకింది. ఈ 23 ఏళ్ల మైలు రాయిలో ఎందరో కవులు, కళాకారులు, సినిమా హీరోలు, హాస్యనటులు, క్యారెక్టర్ ఆర్టిస్టిలు, బుల్లి తెర నటులు ఈ వేదికను పంచుకున్నారు. భద్రాద్రి శ్రీరాముని పాదాల చెంద రెండు దశాబ్ధాలకు పైగా నిర్వఘ్నంగా సాగుతున్న ఈ కళాభారతి తపస్సు మెప్పు కోసం కాకుండా సమాజ మార్పుకోసం, అంతరించిపోతున్న నాటక రంగ పునఃజీవం కోసం దూసుకుపోతోంది. ఆర్టిసి చిరుద్యోగులు ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆలోచింపచేసే నాటికలు, అలరించే సన్నివేశాలు, ఆకట్టుకునే కథ, కంటతడి పెట్టించే అభినయాలు ఈ వేదికపై సాగే నాటకోత్సవాల ప్రత్యేకత. అధ్యాంతం ఆహుతులను కట్టిపడేసే భద్రాద్రి కళాభారతి 23ప అంతరాష్ట్ర నాటకోత్సవాలు నేటి నుండి మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి.

**కార్యక్రమాలు ఇలా....**

తొలిరోజు 4వ తేది మంగళవారం సౌజన్య కళాస్రవంతి ఉత్తరాంధ్ర వారి వారిచే దేవరాగం నాటిక ప్రదర్శన, ప్రముఖ రంగస్థల నటి,గాయని, మంగాదేవి హరిచంద్ర పద్యాలాపన, ప్రముఖ జానపద గాయకుడు జానకీరావు రేలారేలా ఫేమ్ జానపద పాటల సందడి, భాగ్యశ్రీసాయి బృందం నృత్యప్రదర్శన, జిల్లా కళాకారులచే జానపద హంగామా,2వ రోజు 5వ తేది నాడు సాంస్కృతిక కార్యక్రమాలు, స్థానిక కళాకారుల నృత్య ప్రదర్శనలు, విశ్వశాంతికల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ వారిచే స్వేచ్ఛ నాటక ప్రదర్శన, ప్రముఖ గేయరచయిత చంద్రబోస్ ఆశీస్సులతో ఈ టివి పాడుతా తీయగా జూనియర్స్ చే పాటల సందడి, పలువురికి ఆత్మీయ సత్కారం., 6వ తేది గురువారం అభినయ ఆర్ట్స్ గుంటూరు వారిచే ఇంద్రప్రస్థం నాటక ప్రదర్శన అనంతరం గద్దర్ కుమార్తె వెన్నెలకు ఆత్మీయ సత్కారం, తెలంగాణ ప్రభుత్వ ఉత్తమ గేయ రచయిత అవార్డు గ్రహీత చింతమళ్ల యశ్‌పాల్ పాటల సందడి, ఆత్మీయ సత్కారం, అనంతరం అందరినీ అలరించే, అకట్టుకునే ప్రముఖ మిమిక్రీ కళాకారుడు రమేష్ మిమిక్రీ ప్రదర్శన ఉంటాయి. భద్రాద్రి కాళాభారతి 23వ అంతరాష్ట్ర నాటకోత్సవాలను ఎప్పటిలాగానే ప్రక్షకదేవుళ్లు ఆదరించి విజయవంతం చేయాలని వ్యవస్థాపక, నిర్వాహక కార్యదర్శి అల్లం నాగేశ్వరరావు కోరారు.

# ‘లక్షల డప్పులు.. వేల గొంతుకల’పై ప్రచారం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లి మండలం మర్కోడు గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దేపంగి రమణయ్య ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ మర్కోడు గ్రామ కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. అదే విధంగా మర్కోడు అంబేద్కర్ కాలనీలో డప్పుల తోటి వీధి వీధిలో ర్యాలీ నిర్వహిస్తూ ఏడవ తారీఖున లక్షల డప్పుల కార్యక్రమం కోసం పోస్టర్ ఆవిష్కరణ చేసి గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు హైదరాబాద్ మహానగరంలో ఫిబ్రవరి 7న జరగబోయే లక్షల డప్పుల వేల గొంతుల కార్యక్రమానికి పార్టీలకతీతంగా ప్రజలందరూ మాదిగ జాతి బిడ్డలు ఏకమై తమ జాతి ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునే విధంగా తమ ఉనికిని తెలియజేస్తూ తెలంగాణ గడ్డమీద మాదిగ జాతి, మాదిగ ఉపకులాలకు రావాలసిన న్యాయ మన హక్కులను వారికి వచ్చే విధంగా లక్షల డప్పుల తోటి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా అధ్యక్షులు దోపంగి రమణయ్య పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నుకున్నటువంటి ఆళ్లపల్లి మండల అధ్యక్షులు కండె రాంబాబు, ఉపాధ్యక్షులు దొడ్డి రాము, ప్రధాన కార్యదర్శి బొమ్మెర ములసయ్య, సహాయ కార్యదర్శి వానపాకల నాయుడు, ప్రచార కార్యదర్శి ఇనుముల ఇందుకుమార్, యువసేన కేసరి లాల్, కార్యవర్గ సభ్యులుగా కొండ వెంకటేశ్వర్లు, కండె ప్రవీణ్, బందు మల్లేష్‌రెడ్డి, రామ్మూర్తి, కంచర్ల సందీప్, కీసరి బాబురావు, వానపాకుల భాస్కర్, కీసరి సంతోష్, బొమ్మెర సతీష్, అధికార ప్రతినిధిగా కీసర శివ మొత్తంగా గ్రామం మండలం కమిటీలు ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు కీసరి కన్నయ్య, కేసరి రాములు, బొమ్మెర రాములు, సత్తనపల్లి నరసింహారావు, బొమ్మల ముత్తయ్య, యువత వానపాకుల సాయిరాం, బోమ్మెర అనిల్ కుమార్, కీసరి అశోక్, పురుషోత్తమ నవీన్, చాపల సునీల్, దొడ్డి సాయి రాం, దొడ్డి సంతోష్, దొడ్డి హరీష్, బంద్ బిక్షం, మహిళలు ఇనుముల నరసమ్మ, వెంకటమ్మ, బొమ్మెర ఇంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇవ్వాలి



**ప్రజాపక్షం/కారేపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అమలు చేయాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం సింగరేణి మండల కమిటీ సమావేశం బాణోత్ బ్యాన్సిలాల్ అధ్యక్షతన జరగగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అందరికీ ఇచ్చినట్లుగా గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు రుణమాఫీ, 500 గ్యాస్ సిలిండర్లు పథకంలో అర్హులైన వారికి రాలేదని విమర్శలు, ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, ప్రస్తుతం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక వివాదాస్పదంగా వుందని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు పెట్టిన నిబంధనలు కారణంగా అర్హులైన వారు నష్టపోతున్నారని, రైతు భరోసా అమలు విషయంలో తేదీల మార్పు ఇచ్చే సహాయం కుదింపు రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నించవలసిన వస్తున్నదని విమర్శించారు. ఆరు గ్యారంటీలను సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అమలు చేయాలనీ లేని యెడల ప్రజలను కదిలించి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యుల వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు పండగ కొండయ్య, సూరబాక దానమ్మ, వై రవి, కే ఉపేందర్, జీ వెంకటేశ్వర్లు, అజ్మీరా, శోభన్, భూక్యా లక్ష్మణ్, ముండ్ల యాకాంబరం, అన్నారపు కృష్ణ, బానోత్ కిషన్, దాసరి సైదులు పాల్గొన్నారు.

# మోడీ తెచ్చిన నల్లచట్టాలు రద్దు చేయాలి

**రైతు సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమావేశం**



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** మోడీ ప్రభుత్వం తెచ్చిన రైతు, కార్మిక వ్యతిరేక నల్లచట్టలు రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 5వ తేదీన జాతీయ సంఘాల ఐక్య కార్యాచరణ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేయాలని కోరుతూ సోమవారం జూలూరుపాడులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు గుండె పిన్ని వెంకటేశ్వర్లు, అఖిల భారత రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ ధర్మ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్షులు రెడ్డెబోయిన గోవింద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేస్తుందని, కార్మిక చట్టాలను తుంగలో తొక్కి 44 చట్టాలను నాలుగు చట్టాలుగా నాలుగు లేబర్ కోడ్‌లుగా క్రోడీకరించి అమలు చేస్తుందని, రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ రైతుల నోట్లో మట్టి పడుతుందని ఈ విధానాలను నిరసిస్తూ జాతీయ కమిటీ ఈ నెల 5వ తేదీన జూలూరుపాడు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేయనున్నామని దీనికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇది ముమ్మాటికి ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టియుసి జిల్లా సహాయ కార్యదర్శి రాయల సుధాకర్, గడిదేశి కనక రత్నం, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్‌కె. చాంద్ పాషా పాల్గొన్నారు.

# కెఎంసిలో ప్రజావాణి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ అభిషేక్ అగస్త్య పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులను తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖాళీ ప్రదేశాలను శుభ్రం చేయించాలని వచ్చిన దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పర్యటించి తగు చర్యలు తీసుకోవాలని శానిటరీ సూపర్‌వైజర్‌ను కమిషనర్ ఆదేశించారు. రెవెన్యూకు సంబంధించి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆర్‌వోను ఆదేశించారు. టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్‌కు సంబంధించిన సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఈఈ, ఏసిపికి కమిషనర్ సూచించారు.

# చిన్నారులకు పలకలు పంపిణీ



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** విసి గ్రేటర్ ఖమ్మం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు పలకలు, బలపాలు, పెన్నులు పంపిణీ చేశారు. వసంత పంచమి, అక్షరాభ్యాస వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు నోముల వెంకటేశ్వరరావు, వి106ఎ గవర్నర్ కొత్తా వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన, పూజా కార్యక్రమాన్ని నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల చేత అక్షరాభ్యాసం నిర్వహించారు. చిన్నారులకు పలక, బలపం, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ గవర్నర్ మాశెట్టి వరప్రసాద్, ఆర్‌సి కొత్తూరు రమేష్, జెడ్‌సి మోహన్‌దాస్, క్లబ్ సభ్యులు దోకుపర్తి రవీద్ర కుమార్, తాటికొండ అరవింద్‌కుమార్, అచంట కోటేశ్వరరావు, దేవశెట్టి భాస్కర్‌రావు, వేలంపల్లి వెంకటసుబ్బారావు, క్లబ్ కోశాధికారి నర్సింహారావు, వి106ఏ జాయింట్ సెక్రటరీ కుంకుమళ్ల మృత్యుంజయరావు, రీజినల్ సెక్రటరీ బూరెల అప్పారావు, సీనియర్ వాసవి క్లబ్ నాయకులు, పాత్రికేయులు కోదుమూరు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెట్రోల్ బంక్ ప్రారంభం



**ప్రజాపక్షం/ మధిర :** మండలంలోని దెందుకూరు సమీపంలో కళ్యాణం పుల్లారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన పెట్రోల్ బంక్‌ను డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి, అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసర ప్రాంత వినియోదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పంచమి వేడుకలు



**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శ్రీ పంచమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారికి ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అర్చకులు శేషాచార్యులు పిల్లలకు అక్షరాభాస్యం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతీదేవీ అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కపిలవాయి జగన్మోహన్‌రావు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు



**ప్రజాపక్షం/అశ్వాపురం:**జ్ఞానం వాక్కు విద్య మొదలైన శక్తులే సరస్వతి మాత అని ఎక్స్‌లెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ లెనిన్ విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం అశ్వాపురంలోని ఎక్స్‌లెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ లెనిన్ విజయ్‌కుమార్ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వసంత పంచమి వేడుకల్లో పండితుల మంత్రోచ్ఛారణల మధ్య తల్లిదండ్రులు చిన్నారులు భక్తిశ్రద్ధలతో అక్షరాభ్యాసం నిర్వహించామని మండలంలోని అన్ని గ్రామాల నుండి తల్లిదండ్రులు అత్యధికంగా పాల్గొన్నారని అన్నారు. కార్యక్రమా అనంతరం నూతనంగా చేరిన విద్యార్థినీ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి టిప్పర్ పట్టివేత

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని బత్తులపల్లి నుంచి కల్లూరుకు ఎలాంటి అనుమతులు లేకుండా మట్టితోలే టిప్పర్‌ను అదుపులోకి తీసుకొని అట్టి తోలకం చేస్తున్న డ్రైవరు యజమాని వ్యక్తి పై అనుమతి లేకుండా మట్టి తోలుతున్నందున కేసు నమోదు చేసి ఖమ్మం మైనింగ్ వారికి అప్పజెప్పినట్లు కల్లూరు ఎస్ఐ హరిత తెలిపారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తాం

**-అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు ఖమ్మంజిల్లాలోని మూడు ప్రధాన జర్నలిస్టు సంఘాలు, స్తంభాద్రి హౌసింగ్ సొసైటీ ప్రతినిధుల బృందం అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డిని సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఖమ్మం నియోజక వర్గ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కేటాయింపు మీద సుదీర్ఘంగా చర్చించింది. ప్రభుత్వ జీవోలు, సొసైటీ ఏర్పాటు, సుప్రీం కోర్టు తీర్పు వంటి అంశాలను ఈ సమావేశంలో జర్నలిస్టుల బృందం ప్రతినిధులు అడిషనల్ కలెక్టర్‌కు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్త జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని అభినందిస్తూనే త్వరితగతిన మొదటి ప్రాధాన్యతలో ఖమ్మం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని యూనియన్లు, సొసైటీ ప్రతినిధుల బృందం అడిషనల్ కలెక్టర్‌ను కోరింది. స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ భూ కేటాయింపులకు, సుప్రీం కోర్టు తీర్పులకు సంబంధం లేదన్న జర్నలిస్టు ప్రతినిధుల బృందం వాదనను కూడా పరిగణలోకి తీసుకుని పరిలిస్తామని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. న్యాయ నిపుణుల సలహా, ప్రభుత్వ అనుమతితో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశాన్ని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు, టియుడబ్ల్యూజె (టిజెఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, కోశాధికారి వెన్నబోయిన సాంబశివరావు, ఫెడరేషన్ నాయకులు రాము తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దు





**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** మండల పరిధిలోని గ్రామాల్లో వచ్చే వేసవిలో మంచినీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఖలీల్ అన్నారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామ పంచాయతీ పరిధిలో మంచినీటి సరఫరా పై పంచాయతీ కార్యదర్శి రాము తో చర్చించారు. గ్రామంలోని మంచినీటి బావులను వాటర్ ట్యాంకులను చేతిపంపులను ఆయన పరిశీలించారు. వచ్చే వేసవి కాలంలో గ్రామాల్లో మంచినీటి కొరత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పైపులైన్ల చేతిపంపుల మోటార్ల మరమ్మతులు చేయించుకోవాలని సూచనలు చేశారు. వాటర్ ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఖలీల్ కి పంచాయతీ కార్యదర్శి రాము గ్రామ పంచాయతీలో ఎప్పటికప్పుడు మంచినీటి సరఫరా జరుగుతుందని ఇటీవల గ్రామంలో మంచి నీటిని అందించే బావి మోటర్ కాలిపోతే మరమ్మతులు చేయించామని వెంటనే ప్రత్యామ్యామ చర్యలు చేపట్టి మంచినీటి సరఫరా చేసామని ప్రజలకు ఎలాంటి మంచినీటి కొరత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని పంచాయతీ కార్యదర్శి రాము తెలపడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వరి గడ్డివామి దగ్ధం

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఓ బాలుడు తెలియక అగ్గిపుల్ల గీసి వేయటంతో వరి గడ్డివాము దగ్ధమైంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన భూక్యా రవి అనే రైతుకు చెందిన వరి గడ్డి వాము వద్ద ఓ బాలుడు తెలిసి తెలియక అగ్గిపుల్ల అంటించాడు. అంతే దాదాపు 300 వరి గడ్డి దిండ్లు దగ్ధమయ్యాయి. వరి గడ్డి వాము గ్రామంలో ఇళ్ల మధ్య ఉండటంతో స్థానికులు భయంతో మంటలను అదుపు లోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే గడ్డి పూర్తిగా కాలి బూడిదైంది. దీంతో గడ్డి దగ్ధం కావటానికి బాలుడు కారణమని వారి కుటుంబంతో గొడవకు దిగారు. ఇరువర్గాలు వారు ఆరుపులు, కేకలతో ఘర్షణ కు తలపడ్డారు. దీంతో గ్రామస్తులు జోక్యం చేసుకుని ఇరువర్గాల వారిని చర్చల ద్వారా శాంతింపచేశారు. తమకు న్యాయం చేయాలని బాధిత రైతు కోరారు.

## కోడిపందాలు స్థావరాలపై పోలీసులు దాడులు

**ప్రజాపక్షం/ఏన్కూరు :** కోడిపందాల స్థావరాలపై ఖమ్మం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించిన సంఘటన ఇది. మండల పరిధిలోని జన్నారం గ్రామ సమీపంలో కోడిపందాలు ఆడుతున్న విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆదివారం రాత్రి దాడులు నిర్వహించారు. దాడులు నిర్వహించగా కోడిపందాలు ఆడుతున్న కొందరు వ్యక్తులు అక్కడి నుండి పరారయ్యా రు. దాడుల్లో ఆరుగురు వ్యక్తులు, సుమారు రూ.25160ల నగదు, 18 ద్విచక్ర వాహనా లు కత్తులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీ నం చేసుకున్న వాహనాలను, వ్యక్తులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఏన్కూరు ఎస్సై రఫి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పథకాలు సాధించిన సిబ్బందిని అభినందించిన ఎస్పీ



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** కరీంనగర్‌లో జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్2025 జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన ఈ క్రీడల్లో జిల్లాకి చెందిన క్రీడాకారులు 05 బంగారు పతకాలు, 1రజత, 8కాంస్యం పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా, జోనల్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించినందుకు ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ రాబోయే రోజుల్లో జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం పతకాల గెలుచుకున్న క్రీడాకారులకు ప్రోత్సాహక నగదును కూడా జిల్లా ఎస్పీ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, హోంగార్డ్స్ ఇంచార్జ్ ఆర్ఐ నరసింహారావు, ఎంటిఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 5న జరిగే వామపక్షాల నిరసనను జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** మోడీ ప్రభుత్వం తెచ్చిన రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5న అన్ని మండల, జిల్లా కేంద్రాల్లో వామపక్షాలు సిపిఐ, సిపిఎం, సిపిఐ(ఎంఎల్), కార్మిక, ఎఐటీయూసి, బికెఎంయు ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సద్యద్‌సలీం పిలుపునిచ్చారు. సోమవారం సయ్యద్ మియాజానీ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కమ్యూనిస్టులు పోరాడి తెచ్చిన 44 చట్టాలను తుంగలో తొక్కుతూ ఆ చట్టాలను 4కోడ్‌లుగా విభజించి కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలంగా చట్టాలను చేసి కార్మికులు, రైతులకు అన్యాయం చేస్తున్నదని అన్నారు. ఈ నియంతృత్వ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఫిబ్రవరి 5న జరిగే నిరసన కార్యక్రమాలకు సిపిఐ, సిపిఎం, సిపిఐఎంఎల్ శ్రేణులు, కార్మిక సంఘాలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ, రైతులు సంఘం నాయకులు దేరంగుల చిన్నయ్య, సాల రవి, ఎఐటీయూసి నాయకులు పటాన్ జలాల్, షేక్.అబ్బాస్, పి.చెన్నారావు, రహమతుల్లా, మహిళా సంఘం నాయకురాలు చీపుర్ల సత్యవతి, రిజ్వానా, కణితి శ్రావణి, రోహిని, వ్యవసాయ సంఘం నాయకులు జోగిరాజు, జక్కం బలరాం, యువజన సంఘం నాయకులు సయ్యద్ జాకీర్, కలపాల రమేష్, సిపిఐ సోషల్‌మీడియా ఇన్‌చార్జి నూకవరపు విజయ్‌కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంత రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు క్రీడాకారులు ఎంపిక



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సీనియర్ కబడ్డీ సెలక్షన్స్ లో ఎంపికైన 12 మంది క్రీడాకారులకు సోమవారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్, జనరల్ సెక్రటరీ స్వాతి ముత్యం టీషర్ట్ లతో పాటుగా కబడ్డీ కిట్లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భద్రాద్రి జిల్లా నుండి 12 మందిని ఆదిలాబాద్ లో రేపటి నుండి 7 వరకు జరగబోయే రాష్ట్రస్తాయి సీనియర్ పురుషుల కబడ్డీ టోర్నమెంట్ కీ హాజరవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసం లక్ష్మీనారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు గులాం మతిన్, కుంచం వెంకటేష్, తాటి పవన్, రామ్మూర్తి, పల్లి ప్రణయ్, మద్దెల జైసూర్య, సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక అక్షరాభ్యాసం



**ప్రజాపక్షం/మణుగూరుః** స్థానిక ఎక్సలెంట్ ఈ.ఎం హై స్కూల్ లో సోమవారం సామూహిక అక్షరభ్యాస కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. వసంత పంచమి వేడుకల్లో భాగంగా పండితుల మంత్రోచరణల మధ్య, తలిదండ్రులు, చిన్నారులు భక్తిశ్రద్ధలతో అక్షరాభ్యాస్యం చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాను ఖాన్ మాట్లాడుతూ జ్ఞానం, వాక్కు ,విద్య మొదలైన శక్తులే సరస్వతి మాత అన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు పలకలు, పుస్తకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తలిదండ్రులు పాల్గొన్నారు.

## కొల్లి గోపమ్మకు నివాళి



**ప్రజాపక్షం/జూలూరుపాడుః** జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామంలో సోమవారం నిర్వహించిన కొల్లి గోపమ్మ దశదిన కర్మకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ హాజరై గోపమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. నాగుల్ మీరా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి గార్లపాటి వీరభద్రం, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గార్లపాటి శివకృష్ణ, సిపిఐ నాయకులు వల్లమల్ల సామేలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోడౌన్‌లో బియ్యం పరిశీలన



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఉన్న సివిల్ సప్లై బియ్యం ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పరిశీలించారు. సోమవారం మార్కెట్ గోడౌన్ లో నిల్వ చేసిన బియ్యం ను పరిశీలించారు. వాటికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోడౌన్ కెపాసిటి ఎంత...? సివిల్ సప్లై నుంచి ఎంత వస్తుంది. నిల్వ కు తగిన ఏర్పాట్లు గురించి తెలుసుకున్నారు. అనంతరం కార్యకర్తలతో పాటు మండల కేంద్రంలో టీ సేవించి ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వివిధ గ్రామాలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైరస్‌తో కోళ్ల ఫారంలో కోళ్లు మృతి

**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండిలో సోమవారం వైరస్ తో 5200 కోళ్లలో 1000 మృతి చెందినట్లు కోళ్ల ఫారం కోళ్లు పెంచే యజమాని పసుపులేటి వెంకటేశ్వర్లు తెలిపారు. దీనివలన మూడు లక్షలు ఆస్తి నష్టం జరిగిందని గత మూడు సంవత్సరాలలో ఇలాంటి నష్టం ఎప్పుడూ జరగలేదని తెలిపారు. దీనివలన వైరస్ వ్యాప్తి తో క్రమేపి అన్ని కోళ్లు కూడా చనిపోతున్నాయని అదే విధంగా మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో కూడా చనిపోయినట్లు తెలిపారు. దీని వలన పెంపకం దారులు లబోదిపోమంటూ ఉన్నారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేశారని సోమవారం ఆళ్లపల్లి మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరక పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణకు బడ్జెట్ కేటాయింపుల్లో బిజెపి పార్టీ వివక్షతో వ్యవహరించిందని దీని ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణలో 8 మంది బిజెపి ఎంపీలు ఇద్దరూ కేంద్ర మంత్రులుగా వ్యవహరిస్తున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి నిధులు తేలేక అసమర్థులుగా తెలంగాణ ప్రజల ముందు నిలబడ్డారని, నిధులు తీసుకురాని ఎంపీలు బిజెపి నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై ఎప్పటికప్పుడు బురద జల్లుతూ నిందలు వేస్తూ సంక్షేమ పథకాలకు అడ్డుపడుతూ బిజెపి పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసం తెలంగాణ ప్రభుత్వాన్ని అబాస్పాలు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, కో ప్రచార కమిటీ అధ్యక్షుల వాసం శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు హతహర్, ముత్తిలింగం, వెంకన్న, శేఖర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.